విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 3, మార్చి 2025 | 8 పేజీలు

పాడిరైతుల సంక్షేమానికి కృషి

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడు రైతులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం మార్చి 1వ తేదీ నుంచి 30వ తేదీ

-7లో

టాక్స్ చెల్లింపు దారులు తగ్గారు

ఇన్‌కం టాక్స్ టాక్స్ ఉమ్మడి రాష్ట్ర చీఫ్ ప్రిన్సిపల్ కమిషనర్ మిథాలి మధుస్మిత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్‌లో ఇన్కమ్ టాక్స్ చెల్లింపుదారులు తగ్గిపోయారని, దీంతో రాబడి తగ్గిపోయిందని, వ్యాపారులు ఆదాయాన్ని పెంచుకుని ఎక్కువ మొత్తంలో ఇన్కమ్ టాక్స్ చెల్లించాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రల చీఫ్ ప్రిన్సిపల్ కమిషనర్ మిథాలి మధుస్మిత కోరారు. ఆదివారం ఇన్కమ్ టాక్స్ కార్యాలయంలో మిథాలి మధుస్మితతో పాటు చీఫ్ కమిషనర్ సురేష్ బత్తిని, ప్రిన్సిపల్ కమిషనర్ సునీత బిల్లా, అడిషనల్ కమిషనర్ శ్రీధర్ ను ఏపీ ఆడిటర్స్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు పఠాన్ షరీఫ్ ఖాన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధుస్మిత మాట్లాడుతూ సకాలంలో ఇన్కమ్ టాక్స్ చెల్లించి రాష్ట్ర, దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పన్ను ఎగవేతదారుల ఎక్కువయ్యారని, తమ వ్యాపారానికి

-7లో

శత వసంతాల వేడుకలను...

జయప్రదం చేయండి

గోడపత్రాల విడుదలలో సిపిఐ జిల్లా కార్యదర్శి పీ.ఎల్.నరసింహులు

విశాలాంధ్ర- మదనపల్లె: బి.కొత్తకోటలో జరిగే సిపిఐ శత వసంతాల వేడుకలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పీటీయం రోడ్డు నందు శతవసంతాల వేడుకలకు సంబంధించిన ప్రచార గోడప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.ఎల్. నరసింహులు,జిల్లా కార్యవర్గ సభ్యులు టి. కృష్ణప్ప లు మాట్లాడుతూ 1925 సంవత్సరం డిసెంబర్ 26వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్ పట్టణంలో పురుడుపోసుకున్నదని, సంపూర్ణ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడి అనేక మంది కమ్యూనిస్టు బిడ్డలను ప్రాణ త్యాగం చేసిన పార్టీ సిపిఐ అని కొనియాడారు. దున్నేవానికి భూమి కావాలని,బలిసిన పరాన్నభుక్తులైన జమీందారీ వ్యతిరేక పోరాటాలు చేసి భూసంస్కరణల చట్టాన్ని సాధించిందని,తెలంగాణ సాయుధ పోరాటం చేసి 4 వేల మంది కార్యకర్తల వీరమరణంతో నైజాం దొరల చెరలోని 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిందని

-7లో

వైభవంగా ముగిసిన గంగమ్మజాతర

రెండవ రోజు జాతరలో కిక్కిరిసిన భక్తజనం

అమ్మవారి పుట్టినిల్లు చాగలగుట్టపల్లెకు చేరుకున్న గంగమ్మతల్లి

గొల్లపల్లెకు చేరుకున్న గంగమ్మ తల్లి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: రాయలసీమకే తలమానికంగా నిలిసిన అనంతపురం గంగమ్మ జాతర రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం మైలుతిరుణాల రెండవ రోజు లక్ష్యల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మొదటి నిండుతిరుణాల శనివారం కావడంతో భక్తుల రద్దీ తక్కువగా ఉన్నది. శనివారం అర్ధరాత్రి 10 గంటల నుంచిజాతరలో జనాలు పెరగంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. జాతర ప్రాంగణమంతా భక్తులతో కిటకిలాడిం కానిది. శనివారం రాత్రి 12 గంటల నుంచి అమ్మవారు ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. మొక్కుబడులు ఉన్నావారికి కుంకుమ, చాంధీని, బండ్లు,ఆలయం ప్రాంగనమంతా చుట్టూ ప్రదర్శనలు చేశారు. అమ్మవారు అందరిని కరుణించి కాపాడింది. లక్ష్యల సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంద స్త్రీ లు కలగకుండా ఆలయ కమిటి సభ్యులు, ఆలయ కార్యనిర్వాహన అధికారి శ్రీనివాసులు, మంత్రి మండిపల్లె రామ్ ప్రసాదురెడ్డి యువజన కమిటీ, మండిపల్లె లక్ష్మి ప్రసాదురెడ్డి ఆధ్వర్యంలో గంగమ్మజాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. బక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగు నీరు, పారాశుద్యం, ఉచిత వైద్యశిబిరాలు, అత్యవసర పరిస్థితిలో 104,108 వాహనాలు, అగ్నిమా పక సిబ్బంది అందుబాటు లో ఉంచారు. జాతరలో బాలయ్యగారిపల్లెకు చెందిన కానాల గం కాంగి రెడ్డి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శనివారం రాత్రి అమ్మవా రు ఊరేగింపులో కర్ణాటక రాష్ట్రానికి చెందిన మహిళా డప్పు కళాకారు అద్భుతంగా డప్పడలు వాయించారు, చెక్కభజన, రేలారేలా, జబర్ధస్త్, డి.జోడి డ్యాన్స్ తో అద్భుతమైన ప్రదర్శనలు, అమ్మవారి వేషాదరణతో భక్తులను అలరింపజేశారు. ఆదివారం మైలు తిరుణాల రోజు అమ్మవారి పుట్టినిల్లు కుర్నూతల చాగలగుట్టపల్లెకు వెల్లిపోగానే జాతర ముగిసింది.

బెల్లపు చెరుకులు అంటే గంగమ్మజాతర : కాని చాలమంది భక్తులు అమ్మవారి దర్శనం అనంతరం బెల్లపుచెరుకుల కోసం ఎగపడతారు. గంగమ్మజాతర అంటే బెల్లపుచెరుకులకు నిలయం ఎందుకంటే గంగవ జాతరకు వచ్చే భక్తులు చాలమంది బెల్లపు చెరుకులకు ఎగపడతారు. ఈ జాతరకు సుమారు 4లక్షల మంది భక్తులు జాతరకు చేరుకుంటారు అందులో 3 లక్షల మంది అమ్మవారిని దర్శించుకంటే 3లక్షల మంది బెల్లపు చెరుకుల కోసం వస్తారు. ఆదివారం సాయంత్రం ప్రతి ఒక్కరు బెల్లపు చెరుకుల మూటను వెంతీ సుకెల తారు.

అమ్మవారిని దర్శించుకు విఐపీలు: గంగమ్మజాతర సందర్భంగా వనివారం రాత్రి రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లె రామ్ ప్రసాదురెడ్డి మండిపల్లె,లక్ష్మి ప్రసాదు రెడ్డి మ0డిపల్లె నాగిరెడ్డి, చిట్టి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ దంపతులు.ఎస్సీ విద్యాసాగర్నాయుడు.దంపతులు,కడప మేయర్ సురేష్ బాబు, లక్కడిపల్లి మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కడప తెదేపా నాయకులు హరి ప్రసాద్ ఆర్థోవో శ్రీ నివాసులు, ఏఎస్పీ వెంకటాద్రి,లు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు,చెల్లు గంగరాజు,దినేష్ యాదవ, ఆలయ ఈవో శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి సన్మానం చేవారు.

ప్రమాదాలకు దారితీస్తున్న స్పీడు బ్రేకర్లు

విశాలాంధ్ర- లింగాల: లింగాల బస్టాండు కూడలిలో ఉన్న స్పీడు బ్రేకర్లు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. రహదారులపై స్పీడ్ బ్రేకర్లు స్పష్టంగా కనిపించే విధంగా గాలినిరోధక రంగులతో గుర్తింపు కల్పించాలి. అయితే, లింగాల బస్టాండ్ వద్దగల స్పీడ్ బ్రేకర్ అలాగే పోలీస్ స్టేషన్ ముందు ఉన్న స్పీడ్ బ్రేకర్లు ఎలాంటి రంగులూ లేకుండా ఉండటంతో, ద్విచక్ర వాహనదారులు వాటిని గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే పలువురు ప్రయాణికులు ఈ కారణంగా ప్రమాదానికి గురయ్యారు.గ్రామస్తులు, వాహనదారులు ఈ సమస్యపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికి ఆర్ అండ్ బి (రోడ్లు మరియు భవనాలు) శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం అని వారు అంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించి, స్పీడ్ బ్రేకర్లను గమనించగలిగేలా రంగులు వేయించి, ప్రమాదాలను అరికట్టాలని వారు కోరుతున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సంబంధిత అధికారులు వెంటనేచర్యలు తీసుకోవాలన్నది వాహనదారులు కోరుకుంటున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...

విశాలాంధ్ర -కడప : వల్లూరు మండ లం కడప తాడిపత్రి జాతీయ రహదారి గణేష్ పురంలో అభ్యుదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిర నికి విశేష స్పందన లభించింది. ఆదివారం కడప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వంశీ విహారి, డాక్టర్ డాక్టర్ సాయి చరిత ముఖ్య అతిథి హరి నారాయణ స్వామి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో రక్త పోటు, మధుమేహంతో, పాటు బిపి, మోకాళ్ల నొప్పులు, వెన్నునొప్పి, గర్భకోశ వ్యాధులకు వైద్యం ఉచితంగా అందించారు. అనంతరం మందులు ఉచితంగా అందజేశారు. అభ్యుదయ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ కార్యనిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వంకదారి ఆంజనేయులు, తాడిగొట్ల రమణారెడ్డి, పుల్లయ్య, మహేష్, సాయి,ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శిష్యుణ్ణి అభినందించిన గురువు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గం శాసన సభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ ను, గురువు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంత రావు, ఆదివారం ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి శాలువతో సత్కరించి, అభినందించి, ఆశీర్వదించారు. ఇటీవల పుట్టా సుధాకర్ యాదవ్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించి, తన నిజాయి తీని, నిబద్ధతను చాటుకున్నారు. సుధాకర్ యాదవ్ మాట్లా డుతూ, నేను తప్పు చేయను మీరు చేయవద్దు అంటూ అధికారులను సున్నితంగా హెచ్చరించారు. మైదు కూరు నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకముతో తనను గెలిపించా రని, అందరూ నిజాయితీగా పని చేసి, నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసి ,మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించననీ, అవినీతి నిరోధక శాఖకు తాను ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ విలేకరుల సమావేశం లో ప్రకటించారు. కూటమి ప్రభుత్వము ఏర్పడిన తర్వాత ఏ ఎమ్మెల్యే చేయని సాహసోపేతమైన వ్యాఖ్యలు బహిరంగంగా మీడియా ద్వారా ప్రకటించినందుకు సుధాకర్ యాదవ్ ను విద్య నేర్పిన గురువు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విద్వాన్ ,డాక్టర్, గానుగపెంట హనుమంతరావు సత్కరించి, అభినందించి ,ఆశీర్వదించారు.

తిరుణాళ్లకు సిద్ధమవుతున్న పల్లెటూళ్లు

విశాలాంధ్ర-తొండూరు: పల్లెటూళ్లు తిరుణాళ్లకు సిద్ధమవుతున్నాయి. శివరాత్రి పండుగ అనంతరం పులివెందుల నియోజకవర్గంలో చాలా గ్రామాలు చల్లముద్ద మహోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. బహుశా శివరాత్రి నాటికి వ్యవసాయంలో చేరాల్సిన దిగుబడి మొత్తం ఇళ్లను చేరుతుంది. ఈ నేపథ్యంలో తిరుణాళ్ల జాతరలు, దేవరలు, చల్లముద్ద మహోత్సవ వేడుకల వైపు గ్రామీణులు మొగ్గుచూపుతారు. ఉగాది పండుగ వచ్చేలోపు పలు గ్రామాలు ఈ వేడుకలను జరుపుకోవడం పరిపాటి. పప్పు పాయసాలతో పాటు మాంసం ముక్క తినదే గ్రామీణులు సంతృప్తి చెందరు. ఏడాదికొకమారు నిర్వహించుకునే ఈ వేడుకలకు జాతీయహోదాలో నిర్వహించుకునే పండుగల కంటే ఘనమైన చరిత్ర ఉంది. ముఖ్యంగా జంతుబలివ్వడం ఈ వేడుకల ఆచార వ్యవహార సంప్రదాయాలకు దర్పణం పడుతుంది. గాడిపట్టున జంతిబలిస్తే ఏడాది పొడవునా పశుపక్ష్యాది జీవరాసులకు ఎలాంటి రోగాలు రావనే నమ్మకం గ్రామీణుల్లో వేళ్లానుకును ఉంది. సాంకేతికపరంగా అభివృద్ధి చెందిన ప్రాచీనకాలంనాటి ఆచార సంప్రదాయాలు కళ్లెదుటే దర్శనమిస్తున్నాయి. ఈ వేడుకలకు విందు ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంటుంది. విందు అనగానే మాంసం గుర్తుస్తుంది. అమ్మవారికి జంతుబలి ద్వారా మొక్కులు తీర్చుకోవడం వేడుకలకు విశిష్టతకు అద్దంపడుతుంది. ఇలాంటి సమయంలో ఇతర ప్రాంతాలల్లో ఉన్న ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు వారివారి స్వగ్రామాలకు చేరుకుంటారు. బంధు మిత్రాదుల మధ్య వేడుకలు జరుపుకుంటారు. కానీ మూగజీవాలను బలివ్వడం చట్టరీత్యా నేరం. పైగా జీవించే హక్కు ప్రతి జీవికి ఉండటంటూ చట్టం చెబుతోంది. ఉగాది పండుగ వరకు నిర్వహించుకునే ఈ వేడుకలకు వేలాది సంఖ్య మూగజీవాల తలలు ఎగిరిపడతాయి. గురజాడ అప్పారావు చెప్పిన సూక్తి ప్రకారం తిండి కలిగితే కండ గలదు కండ కలిగిన వాడే మనిషోయ్ అన్నారు. మాంసపు కృత్తుల్లో ఎక్కువ పోషకాలు ఉంటాయి. అందుకే ఎక్కువ మంది ప్రజలు మాంసాహారాన్ని కోరుకుంటారు. ప్రభుత్వాలు కూడా మూగ జీవాల పెంపకం కోసం ప్రత్యేకించి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసింది. వీటి పెంపకం కోసం వివిధ బ్యాంకులు కూడా రుణాలను అందిస్తాయి. తరచూ వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే ఈ రోజుల్లో ఎక్కువ ఖర్చుతో కూడిన ఈ వేడుకలు సామాన్యులకు తలకుమించిన భారమవుతందని గ్రామీణులు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తంమీద శివరాత్రి పర్వదినం అనంతరం మొదలయ్యే ఈ వేడుకలు ఉగాది పండుగతో ముగుస్తాయి. ఏది ఏమైనా పల్లెటూళ్లు తిరుణాళ్లకు సిద్ధమవుతున్నాయని చెప్పడంలో సందేహంలేదు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వారంతపు కార్యక్రమంలో భాగంగా పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆదివారం కావడంతో పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. పులివెందులకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చిన్న బాలుడు సహకారంతో శ్రీ రాజా కళా నిలయం డ్యాన్స్ మాస్టర్ రాజా ఆధ్వర్యంలో వారి చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతో ఆదరించారు. నమో నమః శివాయ అంటూ సాగె ఈ పాటతో మొదలై ఎర్ర ఎర్ర పారాణి పెట్టి మమ్ము పాలించగా వచ్చే గంగో రేణుక తల్లి, మా లద్దు గాని పెళ్లి, అలిబిల్లి సోకులది సిత్తమ్మి...,ఇట్స్ ఎ బ్లాక్‌బస్టరు పొంగలూ..నల్లకండ్ల అద్దాలు తొడిగిన పోరి తదితర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావుసిబ్బంది పాల్గొన్నారు.

మండుతున్న అడవులు-విలవిలలాడుతున్న వన్యప్రాణులు

విశాలాంధ్ర-లింగాల: ప్రస్తుత పరిస్థితుల్లో అడవులు మండుతుండటంతో అందులో తలదాచు కున్న వన్యప్రాణులు విలవిలలాడుతున్నాయి. వేసవి రాగానే అడవులుకు నిప్పు పెట్టడం జరుగుతోంది. అడవికి నిప్పు మానవాళి మనుగడకు ముప్పు అని అటవీశాఖ అధికారులు చెబుతున్నా మరోవైపు ఏటా వేసవి సమయానికి అడవులు దహిం చుకు పోతున్నాయి. కొందరు ఆకతాయిలు కావాలనే నిప్పు పెట్టి ప్రకృతి సంపదను మంటకలుపుతున్నారు. పచ్చటి అడవి సంపదను బూడిదపాలు చేస్తున్నారు. ఇటీవల అటు లింగాల ఇటు సింహాద్రిపురం మండ లాలల్లోకి పులులు సంచారం కూడా ఇందుకు కారణ మనే భావన ప్రజల్లో ఉంది. ఈ రెండు మండలాలకు సమీపంలో అడవులు ఉన్నాయి. ఈ అడవుల్లో రైతులకు సంబంధించిన గ్రాసంతో పాటు వనమూలి కలు తయారు చేసుకునే సంపద కూడా ఉంది. ఇదిలావుండగా వన్యమృగాల సంరక్షణకు ప్రత్యేక చట్టం కూడా ఉంది. జీవించే హక్కు ప్రతి జీవికి ఉంది. ఈ నేపథ్యంలో 1972లో వన్యమృగచట్టం అమలులోకి వచ్చింది. వన్యప్రాణులను వెంటాడినా వధించినా నేరమని చట్టం చెబుతోంది. జంతువులు తమ సహజావాసాన్ని కోల్పోయి గ్రామాల వైపు వలస వస్తున్నాయి. ఇప్పటికే రెండు నెలల క్రితం మండలంలోని తాతిరెడ్డిపల్లి, కామసముద్రం, రామట్లపల్లె, లింగాల గ్రామాల్లో చిరుతపులి జాడలు కనిపించాయనే ప్రచారం నడిచింది. అనేక మంది రైతులు పొలాల్లోకి వెళ్ళేటప్పుడు చిరుతను వాటి అడుగు జాడలను చూసి భయభ్రాంతులకు గురవుతున్నారు. పొలాల్లో పనిచేయాలంటే భయపడే పరిస్థితి నెలకొంది.ఈ సమస్యపై అటవీ శాఖ అధికారులు చిరుతపులి జాడ పసిగట్టేందుకు లింగాల, కామసముద్రం గ్రామాల్లోని రైతుల పొలాల వద్ద కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే, అదే సమయంలో అడవులకు నిప్పు పెట్టకుండా ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు గ్రామాల్లో పర్యటించి అడవులకు నిప్పుపెట్టకుండ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రకృతిని కాపాడటం, వన్యప్రాణులను రక్షించడం మాత్రమే కాదు, గ్రామీణ భద్రత కూడా అటవీ అధికారుల బాధ్యతేని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని 33/11కె.వి. 3 సబ్ స్టేషన్ల పరిధిలో వున్న వివిధ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించ గలరని బ్రహ్మంగారిమఠం విద్యుత్ ఏ.ఈ. రవిశంకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం మండలంలోని 132/33 కె.వి. సబ్ స్టేషన్ నందు పవర్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా నేడు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బి.మఠం, మల్లేపల్లె, టి.చౌదరివారి పల్లె సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, రైతులు, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ఈ విషయాన్ని గమనించి మాకు సహకరించ గలరన్నారు. ఈ కార్యక్రమాన్ని బద్వేల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుళాయప్ప ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఏ.ఈ ఓ ప్రకటనలో తెలిపారు.

శ్రీ నాగారపమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -టి.సుండుపల్లె: మండల పరిధిలోని పెదినేనికాల్వ పంచాయతీ బండకాడ ఈడిగ పల్లెలో వెలిసి ఉన్న శ్రీ నగారపమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు బోనాలను సమర్పించారు. అనంతరం అమ్మవారి ప్రతి ఆదివారం, బేస్తవారం, చిన్నపాటి తిరునాళ లాగా భక్తులతో కిటకిట లాడుతుంది . అమ్మవారి ఆశీస్సుల కోసం మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చుట్టుపక్కల మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందుతుంటారు.

గంగమ్మ జాతర సేవా కార్యక్రమాల్లో వీహెచ్పీ సభ్యులు

విశాలాంధ్ర-గాలివీడు: మండల శాఖ విశ్వహిందూ పరిషత్ సభ్యులు లక్కిరెడ్డిపల్లి అనంతపురం గంగమ్మ జాతరలో వివిధ సేవాకార్యక్రమాల్లో పాల్గొనట్లు అధ్యక్షుడు బుక్కపట్నం హరి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతరలో నీటి పొట్లాలను పంపిణీ చెయ్యడం,క్యూలో భక్తులను పంపడం వంటి విధులతో జాతర సజావుగా నిర్వహించడంలో తమ వంతు పాత్ర పోషించడం సంతోషంగా ఉందన్నారు. జాతరలో వాలంటీర్ గా సేవలందించడానికి అవకాశం కల్పించిన ఆలయ ఈఓకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మండలవ్యాప్తంగా ధార్మిక కార్యక్రమాలతో పాటు వివిధ సేవాకార్యక్రమాలు విస్తృతం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఇరగంరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణహత్య

విశాలాంధ్ర- రాయచోటి: సంబేపల్లె మండలంలోని నారాయణరెడ్డి పల్లె గ్రామం ముద్దినేని వడ్డేపల్లి క్రాస్ రోడ్డు గంగమ్మ ఆలయం వద్ద తిరుపతి వారాధి (77) అనే వ్యక్తిపై ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బండ రాతితో తలపై కిరాతకంగా కొట్టి హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. సిమెంట్ బస్తాల వద్ద కాపలాకాస్తు నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అతని తలపై బండరాయితో కిరాతకంగా కొట్టి హత్య చేసిన ఉన్నట్లు సంఘటన ప్రదేశాన్ని పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు నారాయణరెడ్డి పల్లె గ్రామం ముద్దినేని వడ్డేపల్లెకు చెందిన తిరుపతి వారాధి వడ్డిపల్లెక్రాస్ రోడ్డు వద్ద కల్వర్టు నిర్మాణ పనుల కోసం సిమెంట్ బస్తాలను గంగమ్మ ఆలయం వద్ద ఉండడం తో రాత్రి సమయంలో కాపలాక అక్కడే నిద్రించేందుకు వచ్చినట్లు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి సమయంలో అతని తలపై బండరాయితో కొట్టి కిరాతకంగా హత్య చేసి పారిపో యినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం ఉదయం గంగమ్మ గుడి ఆలయ పూజారి వచ్చి చూస్తే సరికి రక్తపు మడుగులో పడి ఉన్న సంఘటన చూసి గ్రామస్తులకు తెలియజేశారు దీంతో చుట్టుపక్కల వారంతా అక్కడికి చేరి పోలీసులకు సమాచారం చేరవేసినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తిరుపతి వారాది మృతి పై పలు అనుమానాల్లో దర్యాప్తును ప్రారంభించారు.

డాగ్ స్క్వాడ్ తో పరిశీలన : తిరుపతి వారాది తలపై బండరాయితో కొట్టి పారిపోయిన గుర్తు తెలియని వ్యక్తులను పట్టుకునేందుకు పోలీసులు డాగ్స్ స్క్వాడ్ ను పిలిపించారు. ప్రమాద స్థలాన్ని నుండి వడ్డేపల్లి వరకు కుక్కలు కుక్కలు వెనిదిరిగినట్లు సమాచారం. దీంతో హత్యకు సంబంధించిన వ్యక్తులను గుర్తించేందుకు అనుమానాస్పద మృతికంగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి- మంత్రి: నారాయణరెడ్డి పల్లె గ్రామం ముద్దినేని వడ్డేపల్లికు చెందిన తిరుపతి వారాధిసిమెంట్ బస్తాల వద్ద కాపలా కాస్తున్న సమయంలో అతని తలపై బండరాయి తో కొట్టి హత్య చేసిన నిదితులను గుర్తించి వారిపై కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి రూరల్ సిఐ వరప్రసాద్ పోలీస్ అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాద సంఘటన స్థలాన్ని పోలీ సు అధికారులతో కలిసి పరిశీలించారు. వారాధి మృతి బాధాక రమ ని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు జిల్లా వ్యాప్తంగా పునరా వృతం కాకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదులో ఆదివారం పవిత్ర రంజాన్ మాసం యొక్క ఉపవాస దీక్షలు ఘనంగా ప్రారంభించినట్లు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ సాదిక్ భాషా ఖాద్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ఉపవాస దీక్ష మొదటి రోజు సందర్భంగా రంజాన్ పండుగ ఉపవాస దీక్ష ఆచరించిన ముస్లిం సోదరులు, చిన్నారులు, పెద్దలకు అందరికీ చికెన్ బిర్యానీ, పండ్ల రసాలు మరియు పండ్లు, చల్లటి త్రాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఉపవాస దీక్ష పాటించిన భక్తులు సాయంత్రం ఆరున్నర గంటల తర్వాత ఉపవాస దీక్ష వదిలారు. ఈ కార్యక్రమంలో గురువులు, జామియా మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ షామీర్ భాష, ఖాదరపల్లి, మదర్ భాష, హఫీస్, బాబుల్ ఖాన్, ముస్లిం సోదరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నటికీ తరగనిది మొగమూరు నది

విశాలాంధ్ర- తొండూరు: తొండూరు మండలం ఇనగలూరు గ్రామ సమీపంలో నిర్మించిన మొగ మూరు వాగులో ఎన్నటికీ నీరు తరగలేదు. బహుశా ఐదారేళ్లుగా ఇక్కడ నీరు పుష్కలంగా ఉంది. వేసవి కాలంలో కూడా నీరు సంపూర్తిగా ఉంది. ఇదంతా దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖం రెడ్డి చలువేనని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే.. గతంలో ఇనగలూరు సమీపంలో రాకపోకల కోసంచిన్నపాటి వంతెన ఉంది. మెండుగా వర్షాలు వస్తే లేదా వాగుకు ఎగువ భాగాన వరదలు వస్తే వాగు ప్రవాహం వేగంగా ఉంటుంది. ఒక్కోసారి రాకపోకలకు కూడా అంతరాయం ఏర్పడుంది. ఇదిలావుండగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇక్కడ హైలెవల్ వంతెన ఏర్పాటు చేశారు. వర్షపునీరు పూర్తిగా వెళ్లకుండా కొన్నాళ్ల పాటు నీరు నిల్వ ఉండేలా వంతెన ఏర్పాటు చేశారు. గండికోట ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా మొగమూరు వంతెనకు నీరందించడం అప్పటి వైఎస్ లక్ష్యం. ఈ క్రమంలో గండి కోట ప్రాజెక్టు సుమారు 80నుంచి90శాతం పనులు పూర్తయ్యాక వైఎస్ అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఆ తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో గండికోట మిగిలు నిర్మాణాలను పూర్తిచేశారు. అనంతరం 2017లో గండికోట నుంచి మొగమూరు వంతెనకు కృష్ణాజలాలను విడుదల చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మొగమూరు వాగులో నీరు పష్కలంగా ఉంది. ఈ మధ్యకాలంలో వేసవిలో కూడా వాగు ఎండిన దాఖలాలు మచ్చుకైనా కనిపించవు. మొగమూరు వాగులో నీరు పుష్కలంగా ఉండటం వల్ల ఈ ప్రాంత రైతులు పదికాలాల పాటు వివిధ రకాల పంటలు పండించుకునే అవకాశాన్ని పాలక ప్రభుత్వాలు కల్పించాయనే వాదన ఈ ప్రాంత ప్రజల్లో వినవస్తోంది. మొత్తంమీద మొగమూరు వాగు ఏ ఒక్క సంవత్సరం కూడా ఎండిపోకుండా పాలకులు నీరందిస్తూనే ఉండటం గర్వించతగ్గ విషయంగా చెప్పవచ్చు.

రతనాలసీమగా చూడాలన్నదే సీమ ప్రజల ఆకాంక్ష

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమను రతనాల సీమగా చూడాలన్నదే సీమ ప్రజల ఆకాంక్ష అని సామాజిక విశ్లేషకులు సదా ఓబులరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రాయల సీమకు ప్రత్యేక గుర్తింపుతో పాటు చరిత్ర కూడా ఉందన్నారు. కత్తులను ఘంటములు కదను తొక్కిన ఇచట అంగళ్ల రతనాలు అమ్మినారట అన్న పాట రాయలసీమకు నిలువెత్తు దర్పణం పడుతుం దన్నారు. శ్రీ కృష్ణ దేవరాయుల కాలంలో చిత్తూరు జిల్లాలో ఎనిమిది వేల చెరువులు తవ్వి ంచడం జరిగిందన్నారు. అలాగే అనంతపురం జిల్లాలో కూడా చెరువులు తవ్వి ంచారన్నారు. రాయలు పరిపాలనలో వర్షాలు కురవడంతో చెరువులు నిండేవని, చెరువుల కింద భూములలో ఆయకట్టు రైతులు పంటలు పండించేవారని తెలిపారు. రతనాలు రాశులుగా పోసి అమ్మే వారు ఈనాటికి పల్లెల్లో ప్రజలు చెప్పు కుంటున్నారని తెలిపారు. ఆనాటికాలంలో ఉచితాలు ఉండేటివి కాదని వారికి తెలిసినది ఏమంటే కష్ట పడి పనిచేయడం మరి నేటి పాలకులు ఓట్ల కోసం సీట్ల కోసం పదవులు కావాలని పోటీలు పడి ప్రజా కర్షక పథకాలు మా పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని ప్రసంగాలు చేస్తారన్నారు. సంపద ఎక్కడ నుంచి వస్తుంది ప్రజలు పన్నులు కడితేనేకదా ప్రభుత్వానికి రాబడి వచ్చేదన్నారు. భారత దేశంలో ఉత్త రాది దక్షిణాది రాష్ట్రాలు ఉన్నాయి కానీ దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలో ఉచిత పథకాలు అమలు చేస్తున్నారని, ఉత్త రాది రాష్ట్రాలలో ఉచిపథకాలు ఉండవు గుప్తులకాలంలో చాణక్యుడు అనే ఆర్థిక వేత్త ఉండేవారని ఆయన ప్రజల ద్వారా పన్ను లు రాబట్ట డం అలా వచ్చిన ఆదాయంతో దేశాన్ని అభివృద్ధి చేయలనే సంకల్పంతో ఉండేవారన్నారు. ఎన్నోతరాలు పోయాయి మరి ఈనాటికి ప్రజలు చాణక్యుడిని మరిచిపోలేదన్నారు. మరి దేశంలో ఎందరో ప్రధాన మంత్రులు పరిపాలన చేశారు అపర చాణక్యుడు అని పేరు ఎవరిని అంటారంటే అపర చాణక్యుడు అని పించుకున్న వారు మన తెలుగు వారు కావడం గర్వ కారణమన్నారు ఆయన ఎవరోకాదు మాజీ ప్రధాని, స్వర్గీయ పివి నరసింహ రావు అని తెలిపారు. ఇప్పటికైనా ఉచితాలు పక్కన పెట్టి సంపద సృష్టించి తద్వారా రాయలసీమను రతనాల సీమగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే సీమ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు.

ఘనంగా రెండవ వార్షికోత్సవం

జే.బీ.వీ.ఎస్.ది ప్రిజర్వేర్ సేవా సమితి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమాజ సేవ అంటే కేవలం ఒక బాధ్యత మాత్రమే కాదు, అది మన ఆత్మసంతృప్తి అని మరియు సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి అని ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్నేహం ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ప్రసన్న అన్నారు. కడప స్థానిక ఐటిఐ సర్కిల్ బాలాజీ నగర్ నందు నిర్వహించిన జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవా సమితి రెండవ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ జేబీవీఎస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు నిజంగా ప్రేరణనిచ్చే విధంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమా నికి మరో అతిథిగా విచ్చేసిన అదేమ్మ మాట్లాడుతూ సమాజంలో యువతీ, యువకులు ఇలా స్వచ్ఛందం గా కలిసి పని చేయడం ఒక మంచి అభివృద్ధికి శ్రీకారంచుడు తుందని అన్నారు. జే.బీ.వీ. ఎస్. ది ప్రిజర్వేర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరి యు ఎన్.ఎస్.ఎస్ వాలం టీర్ అయిన అశోక్ మాట్లా డు తూ సంస్థలో నిర్వహి స్తున్న ప్రాజెక్ట్ అన్నమిత్ర, ఔషధ సమర్పణ, పశు పరచర్య, పర్యావర ణ, ఆలంబన, కిమద్రల గూర్చి మరియు వాటితో సమాజాన్ని అందిస్తున్న సేవలను గూర్చి వివరించారు మరియు పేదలు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులు, విద్యా, ఆరోగ్య రంగాల్లో సేవ చేసి సమాజంలో సానుకూల మార్పులకొరకై నడుం ముగించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రసన్న మరియు ఆదెమ్మల చేతుల మీదుగా సంస్థలో నిరంతరం కృషి చేస్తున్న సభ్యులందరికీ ప్రశంసా పత్రం మరియు మేమెంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే మా లక్ష్యం : చైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గంలోని గ్రామాలన్నింటిని దశల వారీగా ప్రగతి బాటలోకి తీసుకువస్తామని కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానం దరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శెట్టిగుంట హరిజనవాడలో ఉపాధి హామీ నిధులు 24 లక్షల రూపాయలతో సుమారు 550 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. రూపానందరెడ్డికి గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యర్రగుండ్ల నీలకంఠయ్య, ఎస్వీ గోపాల్, యామల సిద్దేశ్వర, తిరుపతి శేఖర్,కొలవలి సుబ్బరామిరెడ్డి, పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, పందేటి వెంకటరామ రాజు, మద్దిన గిరినాయుడు, సుబ్బరాఘవు లు, పోగూరు శివయ్య, సాలాపక్షి చంద్రశేఖ ర్, మునిపెంచల్ రెడ్డి, సిద్దిరామిరెడ్డి, ధనంజ యనాయుడు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడిని ఎదుర్కొంటాం

విశాలాంధ్ర- సిద్దవటం : మండలంలోని మాధవరం 1 గ్రామం, పార్వతిపురం, రెడ్డివారివీధి, అలీ నగర్, లక్ష్మీపురం మాధవరంలో ప్రధాన మంచినీటి పైపులు లీకేజీలు గుర్తించి మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ గ్రామంలో పలు పురవీధుల్లో కొన్ని ప్రధాన మంచినీటి పైపులు లీకేజీలను ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గుర్తించి వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి ఎదు రుకోవడానికి గ్రామ సర్పంచ్ జానకి రామ య్య అధ్యక్షతన ప్రధాన మంచినీటి పైపులు లీకేజీలు గుర్తించి పనులు చేపట్టామని గ్రామంలో నీటి సమస్య ఎక్కడైనా ఉంటే మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.

రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- సిద్దవటం : మాచుపల్లి గ్రామం లో వెలిసిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదా లు అందించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ పూజారి సుబ్బరాజు మాట్లాడుతూ అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకాలు ప్రత్యేక అలంకరణతో పూజా కార్యక్రమం నిర్వహించామని మండలంలోని పలు పల్లె గ్రామ మహిళలు అమ్మవారికి బోనాలు సమ ర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారని న్నారు.

లోడు తగ్గించి.. లోటు పూడుస్తారు !

అదనపు విద్యుత్ బిల్లుకు చెల్లు- రాయితీతో క్రమబద్ధీకరణకు అవకాశం- తీరనున్న లోవోల్టేజీ సమస్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సాధారణంగా కనెక్షన్ ఇచ్చే సందర్భాలలో కిలోవాట్ విద్యుత్ వినియోగానికి గృహాలకు రూ.2వేలు, దుకాణాలకు రూ.2500 వసూలు చేస్తారు. చాలా మంది గృహవినియోగదారులు ఈ మొత్తానికి సంబందించి తమ వినియోగం ఒకటి నుంచి రెండు కిలోవాట్ లోపలే చూపిస్తారు. వినియోగంలో అంతకు రెట్టింపు కేటగిరీలో చేరిపోతున్నారు. వాణిజ్య కనెక్షన్లకు సంబంధించిన వినియోగమైతే చూపించిన దానికంటే ఏకంగా నాలుగింతలు ఉంటోంది. ప్రతి అదనపు కిలోవాట్‌కు సెక్యూరిటీ డిపాజిట్‌గా రూ.200 నిర్ణయించారు. ఇదే సమయంలో డెవలప్‌మెంట్ ఛార్జీ రూ.2వేలు చెల్లించాల్సి ఉంటుంది. మరో రూ. 200 దరఖాస్తుకు, మొత్తం రూ.2400లు చెల్లించాలి. అదే రెండు కిలోవాట్ల లోడుకు రూ.4600లు కట్టాలి. ఇప్పుడు 50శాతం రాయితీ ఇస్తున్నందున డెవలప్‌మెంట్ ఛార్జీ కిలోవాట్‌కు రూ.వెయ్యి కడితే సరిపోతుంది.దరఖాస్తుల స్వీకరణ గడువు జూన్ 30వ తేదీతో ముగుస్తుంది. కిలోవాట్ల చొప్పున డెవలప్‌మెంట్ ఛార్జీల్లో 50శాతం రాయితీ లభిస్తుంది. గృహాలు, దుకాణాలకు విద్యుత్ కనెక్షన్లు తీసుకునే సమయంలో దీపాలు, ఇతర గృహోపకరణాల వినియోగాన్ని సగటున అంచనా వేసి లోడును కిలోవాట్లలో లెక్కించి సెక్యూరిటీ డిపాజిట్, డెవలప్‌మెంట్ ఛార్జీలు వేస్తారు. అధిక శాతం మంది గృహాలకు అయితే 1, 2 కిలోవాట్లు, దుకాణాలకు 2, 3 కిలోవాట్లకు మాత్రమే అనుమతి తీసుకుంటారు. ఈ లెక్క మాత్రమే ఆయా ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తారు. ఇంట్లో అవసరాలు పెరగడం, దుకా ణాలకు సంబంధించి వ్యాపార లావాదేవీలు పెరగడం, వాతావరణ పరిస్థితుల వలన అనుమతి తీసుకున్నదాని కంటే అధికంగా విద్యుత్ వినియోగం ఉంటోంది. వినియోగం అంచనాకు మించడంతో నియంత్రికలపై లోడు ఎక్కువై తరచూ ట్రిప్ కావడం, లో వోల్టేజీ సమస్యలు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు అధిక లోడు నియంత్రణలో భాగంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేసేవారు. అధిక లోడు వినియోగి స్తున్న వారిని గుర్తించి వారికి జరిమానాలు వేసేవారు. వినియోగదారులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అదనపు లోడును క్రమబద్ధీకరించుకుంటే ఈ అదనపు రుసుంలు, జరిమానాల బెడద ఉండదని అధికారులు చెబుతున్నారు.

50శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి-ఏఈ ప్రియదర్శన్ రెడ్డి: ప్రభుత్వం కల్పించిన 50శాతం రాయితీని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకొని అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవాలని ఏపీఎస్‌పీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రియదర్శన్ రెడ్డి సూచించారు. మండలంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.

అంగళ్లు యజమానులు పాత బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ పరిధిలో ఉన్న షాపులు యజమానులు గతంలో ఉన్న పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆలయ ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఒక ప్రకటనలో తెలియజేశారు. బ్రహ్మంగారి ఆలయం పరిధిలోని ఉన్న దేవస్థానంలో సర్వేనెంబర్448 ఎకరాల 7 -18 సెంట్లు లో నిర్మాణం చేసి అంగళ్లకు లీజుకు ఇవ్వడం జరిగిందని గత పాత బకాయిలు 2022, నుండి 2023 23 వరకు మరియు 2024- 2025 వరకు పెండింగ్లో ఉన్న బకాయిలను ఈనెల 10వ తేదీ లోపల చెల్లించకపోతే వారి అగ్రిమెంట్లను రద్దుచేసి బహిరంగంగా వేలం పాటల ద్వారా బయట వ్యక్తులకు ఇవ్వడం జరుగుతుందని దేవదాయ శాఖ కమిషనర్, ఆర్ సి నెంబర్, డిపి1 వన్ బార్ 25030/ 50/2022 తేదీన 26 12, 2022 ప్రకారం వారి ఆదేశాల మేరకు నోటీసులు కూడా జారీ చేశామన్నారు. అంగళ్ల యాజమాన్యాలు ఇచ్చిన గడువు లోపల దేవస్థానం కార్యాలయంలోని చెల్లించని ఎడల ఈ సంవత్సరానికి 2025,2026 వారికి అగ్రిమెంట్ చేయుటకు మఠం యాజమాన్యం అంగీకరించబడదు. షాపులు హక్కులను కోల్పోతారని బహిరంగంగా వేలంపాటలు జరిపి వేలంపాటలో అధికంగా పాటలో పాల్గొన్న వారికి ఇవ్వడం జరుగుతుందని ఆలయ అధికారి తెలిపారు.

బూత్ కమిటీ జోనల్ అధ్యక్షులుగా భరత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సిద్ధాంతాలకు కట్టుబడి అంకిత భావంతో సేవ చేస్తూ పార్టీకి, మరోపక్క కార్యకర్తలకు అండగా ఉంటున్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి పనితీరును గుర్తించిన అధిష్టాన వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ జోనల్ అధ్యక్షులు గా నియమించారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కేంద్రం కార్యాలయం నుంచి జారీ అయిన నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి కట్టబెట్టిన బూత్ కమిటీ జోనల్ పదవికి న్యాయం చేస్తానన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు పదవి రావడానికి కృషి చేసిన సహకరించిన మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ (హోంశాఖ) సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి కి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి నిజాయితీని చాటుకున్నారు.

వివాహ వేడుకల్లో వైకాపా నాయకులు



విశాలాంధ్ర-పులివెందుల : కడప పట్టణంలో ఆదివారం నాడు మాధవి కన్వెన్షన్ సెంటర్ ఫంక్షన్ హాల్ లో కీర్తిశేషులు పాలెం మహేశ్వర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి, గౌతమ్ రెడ్డిల వివాహ మహోత్సవానికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరిసెపు వరప్రసాద్, పులివెందుల పట్టణ కన్వీనర్ హాలు గంగాధర్ రెడ్డి, హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో వచ్చిన వారి తో కాసేపు వారు ముచ్చటించారు. వివాహ వేడుకల్లో కొండేటి పల్లె నాయకుడు రాజారెడ్డి ,వైఎస్ఆర్సిపి నాయ కులు పద్మనాభ రెడ్డి , ప్రవీణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

34వ వార్డులో నాయకులు, కార్యకర్తలందరూ రాచమల్లు వెంటే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పోసా వరలక్ష్మి విజయానికి వైకాపా కార్యకర్తలతో పాటు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆర్థిక అండదండలు అందించారని, నిజానికి కౌన్సిలర్ పోసా వరలక్ష్మికి, భాస్కర్‌కు వార్డులో ఓటు బ్యాంక్ లేదని వైఎస్సార్ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు, వార్డు ఇన్‌చార్జ్ షేక్ ఖాజాపీర్, వైసీపీ కార్యకర్త మన్సూర్‌లు పేర్కొన్నారు. ఆదివారం ఆర్ట్స్ కాలేజీ రోడ్డులోని వార్డు ఇన్‌చార్జ్ షేక్ ఖాజాపీర్ ఇంటి వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటుచేవారు. ఈ సందర్భంగా వార్డు ఇన్‌చార్జ్ షేక్ ఖాజాపీర్, వైసీపీ కార్యకర్త మన్సూర్‌లు మాట్లాడుతూ పోసా భాస్కర్ రాచమల్లు అభిమానిగా ఆయన వెంట ఉండటంతో రెండు సార్లు కౌన్సిలర్‌గా పోసా భాస్కర్ భార్య వరలక్ష్మిని టికెట్టు ఇచ్చి ఆర్థికంగా అండదండలు అందించి కౌన్సిలర్‌గా విజయం సాధించి రాజకీయ భిక్ష పెట్టిన రాచమల్లును వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం సిగ్గు అనిపించలేదా అని ప్రశ్నించారు. మొదటి సారి కౌన్సిలర్‌గా పోటీ చేసినప్పుడు 50లక్షల రూపాయలు ఆర్థికంగా ఇచ్చి విజయానికి రాచమల్లు ఎంతో కృషి చేశారన్నారు. రెండవ సారి టికెట్టు ఇచ్చి విజయానికి కృషి చేయడమే కాకుండా మీ కుమార్తె వివాహానికి డబ్బులు ఇచ్చిన రాచమల్లును వీడటం మీకు మనసు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. అమ్మపాలు తాగి అమ్మ రొమ్మును గుద్దిన చందాన మీ వ్యవహారం ఉందని అన్నారు. 15లక్షలు డబ్బులకు అమ్ముడుపోయి రాజకీయ భిక్ష పెట్టిన వారిని విడిచి పోవడం మీకు చెల్లుతుందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో గజ్జల కళావతి, రవి, వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మండలంలోని కామనూరు గ్రామంలో శ్రీ రామకృష్ణ పరమహంస 109వ జయంతి సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగవాన్ శ్రీ రామకృష్ణుల వారు 1836వ సంవత్సరంలో పశ్చిమ బెంగాల్, హుబ్లీ జిల్లాలోని కామర్పుకూరు అనే చిన్న గ్రామంలో జన్మించారు. ఆధ్యాత్మిక భావావేశం, తీవ్రమైన భక్తి భావన అనేవి మామూలు వారిలో కన్నా శ్రీ రామకృష్ణులలో భిన్నంగా వ్యక్తమయ్యాయి. కలకత్తాకు సమీపంలో దక్షిణేశ్వర్ కాళికాలయం లో పూజారిగా చేరి, తన ఆధ్యాత్మిక సాధనలను మరింత పెంపొందించుకున్నారు అన్నారు. ఎంతో మంది యువతీ, యువకులు, గృహస్థులు ఆయన బోధనలకు ఆకర్షితులై, తమ ఆధ్యాత్మిక జీవితంలో పురోగతిని సాధించారు అన్నారు. శ్రీ రామకృష్ణులు తమ ఆధ్యాత్మిక శక్తిని అంతటిని తమ శిష్యులైన స్వామి వివేకానందులు మరియు ఇతర శిష్యులైన స్వామి వివేకానందులు మరియు ఇతర శిష్యులకు ధార పోని 1886లో సమాధి చెందారు. శ్రీ రామకృష్ణుల సతీమణి మరియు జగజ్జనని అయిన శ్రీ శారదా మాత ఆశీస్సులతో వారి శిష్యులు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో మఠాలను స్థాపించి ఎంతో మందిని అధ్యాత్మిక ఉత్తేజితులను చేసి వారి దు:ఖాలను నివారింపచేస్తూ వచ్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు శ్రీ రాఘవ రెడ్డి, డాక్టర్ లక్ష్మి నరసయ్య, శివనాగిరెడ్డి మరియు కమిటీ సభ్యులు, శ్రీ కృష్ణారెడ్డి(స్వామి) పాల్గొన్నారు.

వ్యక్తిపై కొడవలితో దాడి

విశాలాంధ్ర-పులివెందుల: ఆదివారం పులివెందుల మండల పరిధిలోని నల్ల గొండ వారి పల్లె గ్రామ సమీపంలో ఉన్న తోటల మధ్య మట్టిని తోలకూడదని చెప్పినందుకు మణికంఠ అనే యువకునిపై సాధక్ వల్లి, అక్బర్ రమ్మ ఇరువురు దాడి చేసి గాయపరిచారు. మట్టి తోలకూడదని ఎన్ని మార్లు చెప్పిన వారు వినకపోవడంతో మణికంఠ అనే యువకుడు గట్టిగా వారికి మట్టి తోలకూడదని చెప్పడంతో మాకు మట్టి తోలకూడదని చెప్తావ అని ఢిల్లీ కొడవలితో మణికంఠ అనే వ్యక్తిపై ఆ ఇరువురు దాడి చేశారు. ఆ దాడిలో మణికంఠ వీపుపై గాయం అవడంతో ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడం జరిగింది. సాధక్ వలి అక్బర్ రమ్మల పై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.

మహిళల భద్రత, సాధికారతకు కృషి

విశాలాంధ్ర -ముద్దనూరు : అంతర్జాతీయ మహి ళా దినోత్సవం పురస్కరించుకుని మహిళల భద్రత, సాధికారతకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సి.ఐ దస్తగిరి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో డ్వాక్రా మహిళలతో పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ మైనుద్దీన్, ఏ.ఎస్.ఐ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక చట్టాన్ని అమలు చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కేంద్ర ప్రభుత్వం సుదీర్ఘ పోరాటాల అనంతరం 1996లో తీసుకొచ్చిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని అమలు చేయడం ద్వారా ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును పునఃప్రారంభించడం ద్వారా పెండింగ్‌లో ఉన్న 46వేల క్లెయిమ్‌లకు నిధులు మంజూరయ్యేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులు పనిభద్రత, ఆరోగ్య భద్రత, ఆహార భద్రత కొరవడి దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని నాగసుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సహజ, ప్రమాద మరణాలు, అంగ వైకల్యం వంటివి సంభవిస్తే వారిని ఆదుకోవాలని, సబ్సిడీతో కూడిన రుణాలు, వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చులకు గాను స్కాలర్‌షిప్‌లు, వైద్య, గృహ సౌకర్యాలు వంటి పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పలు రాష్ట్రాలలో ప్రభుత్వ, ప్రైవేటు కాంట్రాక్టర్లు నిర్మాణ వ్యయంలో 1 లేదా 2 శాతం సెస్ రూపంలో వసూలు చేసే విధానం ఉందని ఆయన గుర్తుచేశారు. ఇక్కడి ప్రభుత్వాలు ఆ నిధులను ప్రభుత్వ అవసరాలకు దారి మళ్లించి సంక్షేమ బోర్డును గాలికి వదిలేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డును పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చిన నేటి పాలకులు వెంటనే అమలు చేయడం ద్వారా కార్మికులను ఆదుకోవాలని నాగసుబ్బారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయు లు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చాంద్‌బాష, సీపీఐ మండల కార్యదర్శి భవానీ శంకర్‌తో పాటు రమేష్, ఖాసీం, సురేష్, హేమంత్, సుబ్రమణ్యం, రమణ, రాంబాబు, ప్రసాద్‌రెడ్డి, మారెన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులుగా కేజె రఘురామి రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విజయవాడలో ఏపీ ఎన్జీవో హెూం సమావేశ మందిరం నందు ఆదివారం నాడు ఆంధ్రప్రదేష్ రాష్ట్ర ఆఫ్తాల్మిక్ అధికారుల రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని అధ్యక్షులు జి.రెడ్డన్న పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా కేజే రఘురామిరెడ్డి, సహ అధ్యక్షునిగా జికే మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సప్పటి వసంతరావు, కోశాధికారిగా జి.బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా డా.వి మనీష్‌కుమార్, పివిడి సుబ్బారావు, రహమత్ ఆలీఖాన్, సంయుక్త కార్యదర్శులుగా కే.సత్యనారాయణ, జీవీ రమణ, జి.పద్మజ, సీహెచ్ మాధురి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.ఉమామహేశ్వరరావు, ఏ.రఘు, కే.శ్రీనివాస్, వరప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సలహా కమిటీలో కిశోర్, ఎంఆర్కే దాస్, మహేశ్వరి రెడ్డి, కే.చిన్నయ్య, డి.రవికుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల ఆఫ్తాల్మిక్ అధికారులు పాల్గొన్నారు.

8న మహిళా సాధికార వారోత్సవాలు

విశాలాంధ్ర-కడప క్రైం : మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యతతో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, గౌరవ డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్., ఆదేశాల మేరకు మార్చ్ 8వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్., నేతృత్వంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల గర్ల్స్ వెల్ఫేర్ హాస్టల్స్/స్కూల్స్ ను సంబంధిత పోలీసు అధికారులు సందర్శించి, సైబర్ క్రైమ్, ఫోక్సో,గుడ్ అండ్ బ్యాడ్ టచ్, బాల కార్మిక చట్టాలు, ఆకతాయిల వేధింపుల/ ర్యాగింగ్ నుండి రక్షణ, సామాజిక మాధ్యమాల వినియోగం వంటి పలు మహిళా సంబంధిత నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు మ్యూజికల్ చైర్స్, పరుగు పందెం, అంత్యాక్షరి పాటల పోటీలు, ముగ్గుల పోటీలు, కబడ్డీ, వాలీ బాల్, ఖో ఖో, క్యారం బోర్డు, నృత్య పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందచేశారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థినులకు పోలీసులు లేదా పోలీస్ స్టేషన్ల పై వున్న అభద్రతాభావం తొలగిపోయి, వారికి ఏమైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలను స్నేహపూర్వక వాతావరణంలో పోలీసు అధికారులకు సులభంగా తెలియజేసేందుకు అవకాశం వుంటుందని, తద్వారా వారి భద్రతకు మరింత మెరుగైన చర్యలు తీసుకునేందుకు అవకాశం వుంటుందని ఈ సందర్భంగా పోలీసు అధికారులు తెలియజేశారు.

పీరయ్యకు నివాళులర్పిచిన అమీర్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా బాలక్రిష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు, ఉపాధి హామీ కౌన్సిల్ మాజీ సభ్యులు, కడప జిల్లా టీడీపీ మాజీ అధికార ప్రతినిధి పోతుగంటి పీరయ్య అనారోగ్య కారణంగా అకాల మరణం చెందిన సందర్భంగా ఆదివారం వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాలులార్చిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్ బాబు, కడప నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మాజీ కౌన్సిల్ మెంబర్ పోతుగంటి పీరయ్య ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొంటూ.. పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ గ్రీవెన్ సెల్ లో రాత్రింబవళ్లు పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అం ఓడగా నిలబడ్డార న్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిలిపివేసిన బిల్లులపై కార్యకర్తల తరపున పోరాటం చేశారన్నారు. కడప జిల్లా నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడిగా, పార్టీ నాయకుడిగా ఆయన చేసిన కృషి పార్టీ ఎన్నటికీ మరువలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలక్రిష్ణ అభిమాన సంఘం ఉపాధ్యక్షుడు అల్లాబకాష్, కడప జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ప్రసాద్, శమీర్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ చేసిన చైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం మైసూరు వారిపల్లి గ్రామ పం చాయతీ పరిధిలోని శాంతినగర్ లో 7 లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి ఆదివారం కడప కుడా డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి భక్తిశ్రద్ధలతో టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తగా దాహ ర్తిని తీర్చడానికి వాటర్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నా రు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూ ఎస్ డిఇఇ ఎం మహేశ్వర, ఎఇ కెవి రమేష్, మైసూరువారిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కారుమంచి సంయుక్త, కూటమికి నాయకులు పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, పోతురాజు నవీన్,నార్జాల హేమరాజ్, సతీష్ కుమార్ రాజు, చిరుమావిళ్ల సుబ్రమణ్యంనాయుడు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలం పరిధిలో బ్రహ్మ సాగర్ ఎడమ కాలువ సమీపంలో థర్మల్ కు వెళ్లే పైప్ లైన్ లీకేజీ వాటర్ వంకకు వెళ్లడంతో చేపల వేటకు వెళ్లిన తొర్రివేముల నాగరాజు (35)అనే యువకుడు చేపల వేటకు వెళ్లి విద్యుత్ తీగలు నీటిలో పడడంతో గురై యువకుడు మృతి చెందినట్లుగా మృతుని తండ్రి గురవయ్య స్థానిక పోలీస్ స్టేషన్లులో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బ్రహ్మంగారిమఠం ఏఎస్ఐ గుర్రప్ప వారి సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి విచారణ చేపట్టి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వివరాల మేరకు బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని కే బస్సాపురం గ్రామానికి చెందిన తొర్రి వేముల గురవయ్య కుమారుడు, నాగరాజు జెసిపి డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం గడిపేవారని తండ్రి వృత్తి దోబి పనులు చేసుకుంటూ కొడుకు వద్ద ఉండేవారని కొడుకు ఆదివారం బ్రహ్మ సాగర్, రిజర్వాయర్ సమీపంలో థర్మల్ కు వెళ్లే లీకేజ్ వాటర్ వంకకు వెళుతుండడంతో చేపలు వేటకు వెళ్లి విద్యుత్ తీగలు తెగి నీటిలో పడడంతో ఈ ప్రమాదం జరిగిందని పలువురు గ్రామస్తులు మృతుని బంధువులు తెలిపారు.

వరుణ్‌కుమార్‌రెడ్డికు ఘన సన్మానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల అండ్ వయోవృద్ధుల సేవా సొసైటీ మరియు బీజేపీ సీనియర్ నాయకుడు వై.చలపతిరావు ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడుగా ఎంపికైన డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డికు పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే దివ్యాంగులకు ఎవరైనా ఆరోగ్యం బాగాలేదంటే ఉచితంగా ఓపీలు చూసి మందులు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవాసొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, బీజేపీ సీనియర్ నాయకుడు చలపతిరావు, డిస్కో రమణ, 25వ టిడిపి ఇన్చార్జ్ ఖాదర్‌వలి, నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చంద్రబాబు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి సన్నిధిలో రామశ్రీనివాస్

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో శ్రీ వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే తిరుణాలకు స్థానికులు రాయచోటి పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాలతో పాటుగా వివిధ ప్రాంతాల వారు పలు రాష్ట్రాల నుండి ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రం నుంచి నిరంతరం స్వామి వారి భక్తాదులు తరుచుగా వేలాది మంది వస్తుంటారనే విషయం తెలుసుకున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారుల ద్వారా ప్రజలందరికీ ఎటువంటి పరిస్థిలో సమస్యల కు మరియు అసౌకర్యానికి చోటు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారంటూ ఆనందోత్సా హాలతో స్వామి వారిని ప్రశాంతంగా దర్శనం చేసుకుంటున్నార న్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కూటమి శ్రేణులు మిత్రులు శ్రేయోభిలాశలు పాల్గొన్నారు.



వేసవిలో తాగునీటి ఎద్దటి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలి

సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ భాషా

విశాలాంధ్ర-మదనపల్లె:- వేసవిలో తాగునీటి ఎద్దటి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే షాజహాన్ భాషా తెలిపారు ఆదివారం తన నివాసంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఎంపీడీవో తాజ్ మసూర్ లతో వేసవిలో తాగే నీటి ఎద్దడి తలెత్తకుండా చేపట్టాల్సిన కార్యాచరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆదివారం నుండి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో మసీదుల ప్రాంతంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుంట ముందస్తు చర్యలు చేపట్టేందుకు అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందని, కొత్తగా బోర్లు డ్రిల్ చేయించడం పైపులైన్లు పునరుద్ధరించడం వంటి కార్యక్రమాలకు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చిన్న మహేష్, కమలామరి కృష్ణ, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్స్‌ను సందర్శించిన యుఎస్‌ఏ విశ్వవిద్యాలయం ప్రతినిధులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) కు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా లోని న్యూ హాంప్షైర్ లోగల నషువాలోని రివియర్ విశ్వవిద్యాలయం నుండి స్ట్రాటజిక్ గ్లోబల్ ఎంగేజ్మెంట్ డైరెక్టర్ బారిగా డే మిట్స్ కళాశాల ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ సందర్భన మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మరియు రివియర్ విశ్వవిద్యాలయం, రెండు సంస్థల మధ్య విద్యా సహకారాన్ని పెంపొందించడం, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం మరియు భవిష్యత్ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేయడం లక్ష్యంగా చర్చలు జరిగాయని ఆయన అన్నారు. ఉన్నత విద్యలో సహకార అవకాశాలు, అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమాలు మరియు ప్రపంచ ఇమ్మర్షన్ కార్యక్రమాలను పెంపొందించడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ విద్యా బహిర్గతం, సాంస్కృతిక అభ్యాసం మరియు అంతర్జాతీయ విద్య యొక్క ప్రయోజనాలపై విలువైన అంతర్దృష్టులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, శిక్షణ %d% నియామకాల అధిపతి వేణు చౌదరి, డీన్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ శ్రీమంత్ బసు మరియు సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు. విజయ లక్ష్మి, విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ,యువతకు ఒరిగేదేం లేదు

ఎఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాధవ్

విశాలాంధ్ర-మదనపల్లె: ఒక దేశం అభివృద్ధికి విద్య చాలా కీలకం. ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా గుర్తింపు పొందాలన్నా విద్య అవసరం ముఖ్యమని అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రత్యక్షంగా భాగం కాకపోయినా ఆ రంగాన్ని శాసించే భవిష్యత్తు తరాన్ని రూపొందించేది విద్యే అన్నారు. అలాంటి, విద్యకు ఎంత ప్రాధాన్యతనిస్తే, ఆ దేశం అంత చక్కటి అభివృద్ధిని చూస్తుందని, ప్రముఖ విద్యావేత్త డి.ఎస్.కొఠారి చెప్పినట్టు విద్యారంగం అభివృద్ధి చెందాలంటే దేశ జిడిపి లో 6 శాతం, రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ 2025-26లో విద్యార్థులకు, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. విద్యా రంగంలోని కార్పొరేట్ శక్తుల క్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తూ, విద్యా రంగంలో ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుకోవడమే లక్ష్యంగా రూపొందించబడిన రాష్ట్ర బడ్జెట్ ను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ ఎఫ్ గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.

.గండి ఇడుపులపాయ క్షేత్రాలను దర్శించుకోవడానికి

విశ్రాంతి ఉద్యోగులు సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర- కలికిరి: స్థానిక మండల కేంద్రంలో ఆదివారం ఎంఆఓ కార్యాలయం దగ్గర షాదీ మహల్ నందు విశ్రాంతి కలికిరి మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు వేంపల్లి అబ్దుల్ ఖాదర్, వై ఆదినారాయణ రెడ్డి, సి సురేందర్ రెడ్డి, ల ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత గత మాసంలో విజయవాడలో జరిగిన విశ్రాంతి ఉద్యోగాల అంశాలపై చర్చించారు. అంతేకాకుండా గండి, ఇడుపులపాయ, దేవట్ల శివాలయం, రాయచోటి వీరభద్ర ఆలయం, లాంటి క్షేత్రాలను దర్శించుకోవడానికి బస్సు యాత్రను ఏర్పాటు చేస్తున్నామని విశ్రాంతి ఉద్యోగులు అందరూ కలిసి ఈ యాత్రలో పాల్గొనాలని అన్నారు, అంతేకాకుండా విశ్రాంతి ఉద్యోగులు ఆరోగ్యం కోసం ఆర్గానిక్ పళ్ళను ఆహారంగా తీసుకోవాలన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి: మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్య మనకు ఎలా జ్ఞానాన్ని ఇచ్చి మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణతగల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులలో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రీడలలో మంచి నైపుణ్యం సంపాదించినట్లయితే ఆ క్రీడాకారుడు వారి ప్రాంతాలలోనే కాకుండ ఎక్కడికి వెళ్ళినా ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా వచ్చే పోటీలలో గెలుపు లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు, మెడల్స్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

సివిల్ సప్లయిస్ హమాలీల కూలి రేట్ల పెంపు

జీవో నంబర్ 14 జారీ చేయడం పట్ల హర్షం

ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: పౌరసరఫరాల సంస్థ లో రాష్ట్రవ్యాప్తంగా మండల లెవెల్ స్టాక్ పాయింట్లలో పనిచేస్తున్న సుమారు 6000 మంది హమాలీలకు వివిధ అంశాలకు పెంచిన రేట్లు గత ఒప్పందం కంటే ప్రస్తుత ఒప్పందం ద్వారా 11 కోట్ల 80 లక్షల రూపాయలు అదనంగా హమాలీలకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ది జి ఓ ఆర్ టి నెంబర్ 14 ను జారీ చేయడం పట్ల ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక మదనపల్లి సివిల్ సప్లయిస్ పాయింట్ వద్ద హమాలీలు సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఇప్పటివరకు కాలయాపన జరగడంతో రాష్ట్రవ్యాప్తంగా హమాలీలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించి. పోరాడి జీవో ను సాధించుకున్న హమాలీలందరికీ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా కమిటీ అభినందనలు తెలిపారు . హమాలీల కూలి రేట్లు క్వింటాల్ కు 25 నుండి 28 రూపాయలకు పెంచడం, స్వీటు రు 1300 నుండి 1500/ లకు , దసరా బోనస్ రు. 6000 నుండి 6500/ లకు, గన్నీ (బేల్ కు)రు 50 నుండి 55/లకు, పామాయిల్ బాక్స్ కు రు. 0.50 నుండి 0.75 పైసలు, ప్రతి ఎం ఎల్ ఎస్ పాయింట్ కు మంచినీటికి నెలకు 600 నుండి 1000/-లకు, ప్రతి హమాలీ కి మూడు జతల యూనిఫాం తో పాటు స్వీపర్ కు ప్రస్తుతం అమలవుతున్న వేతనంపై రు. 1000/-లు అదనంగా పెంచేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అలాగే పెరిగిన కూలిరేట్లకు సంబంధించి 2024 జనవరి 1 నుండి ఎరియర్స్ చెల్లించేందుకు కూడా జీవోలో పేర్కొన్నారు. ఈ అగ్రిమెంటు రెండు సంవత్సరాలు కొనసాగుతుందని కూడా స్పష్టంగా జీవోలో పేర్కొన్నారు. అయితే యూనిఫామ్ టీచింగ్ చార్జీ గురించి జీవోలో పేర్కొనలేదు. టీచింగ్ చార్జి పెంపుదల విషయం కూడా అశ్రద్ధ చేయకుండా త్వరలో పెంచి ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీలు అయూబ్, వీరాంజనేయులు, కూమార్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై రీ సర్వే చేయండి

సీఎంఓ కార్యాలయము నుండి ఆదేశాలు

అసెంబ్లీ సమావేశలలో ప్రస్తావన

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలంలోని అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై రీ సర్వే చేసి సమగ్ర విచారణ చేపట్టాలని తుది నివేదిక అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయము నుండి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు పటిష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఆదివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ ఆధ్వర్యంలో పీలేరు తాహసిల్దార్ భీమేశ్వరరావు పర్యవేక్షణలో అన్యా క్రాంతమైన ప్రభుత్వ భూములపై రీ సర్వే చేయడానికి ఆరు బృందాలుగా ఏర్పడ్డాయి. దీంతో పీలేరులో చర్చంశానియంగా మారాయిఈ సందర్భంగా మండలంలోని అన్యాక్రాంతమైన మరియు భూకబ్జాకు గురైన పీలేరు మండలంలో చోటు చేసుకున్న భూ ఆక్రమణలపై నిష్పక్షపాతంగా సర్వే చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమా అన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చిన సూచనల మేరకు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాలతో ఆదివారం పీలేరు మండలంలో ఆరు బృందాల సభ్యులకు పీలేరు తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పీలేరు, గూడరేవుపల్లె, ఎర్రగుంటపల్లె ముదుపులవేముల, దొడ్డిపల్లె, బోడుమల్లువారిపల్లె పంచాయతీల పరిధిలో సర్వే చేయాల్సిన భూములకు సంబంధించిన రికార్డులు, మ్యాప్స్ సర్వే సిబ్బందికి అందజేశారు ఈ మేరకు సర్వే సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే ప్రారంభించారు. తహసీల్దార్ భీమేశ్వరరావు ఉన్నారు. ఇది ఇలా ఉండగా పీలేరు ప్రాంతంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సుమారు 1400 కోట్ల రూపాయలు విలువ చేస్తే ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నారని గతంలో అధికారులు సర్వేలు చేశారు ఎక్కడపడితే అక్కడ ప్రభుత్వ భూములు కబ్జాదారుల కోరల్లోకి వెళ్లడంతో ప్రస్తుతం సీఎంఓ కార్యాలయము నుండి హుటాహుటిన యుద్ధ ప్రాతిపదికన రీ సర్వే చేసి తుది నివేదిక పంపించాలన్న ఆదేశాలు ఉండడంతో కబ్జాదారుల గుండెల్లో గుబులు నెలకొంది ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో వీటిపై ప్రత్యేక ప్రస్తావన లేవనున్నట్లు సమాచారం

పీరయ్య మృతదేహాన్ని సందర్శించిన శ్రీనివాసులు రెడ్డి, మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బాలకృష్ణ అభిమాన సంఘం కడప జిల్లా అధ్యక్షులు, మాజీ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోతుగంటి పీరయ్య హైదరాబాదులోని స్టార్ హాస్పిటల్ లో అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని పార్థివ దేహాన్ని టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ విప్ కడప ఎంఎల్ఏ ఆర్.మాధవి కలిసి ఆదివారం ఆసుపత్రి కెళ్ళి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీరయ్య సేవలు మరువలేని అన్నారు. ఆయన పార్టీ కోసం ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

పాడిరైతుల సంక్షేమానికి కృషి

(మొదటి పేజీ తరువాయి) వరకు నిర్వహించడం జరుగుతుంద న్నారు. జిల్లాలోని పాడి రైతులందరూ తమ పశువులకు ఎటువంటి వైరస్ సోకకుండా తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకురావాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులలో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు, మెడల్స్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

..జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) అన్నారు.ఆనాటి నుంచి నేటి వరకు అనునిత్యం కష్టజీవుల పక్షాన నిలబడి పాలకుల విధానాలపై సమరశీల పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ అని అన్నారు.బి.కొత్తకోట పట్టణం మరియు మండల లోని అనేక ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి విజయం సాధించిన పార్టీ సిపిఐ శతజయంతి ఉత్సవాలు బి.కొత్తకోట పట్టణంలో ఈ నెల తొమ్మిదవ తేదీ ఆదివారం ఘనంగా జరుగుతున్నాయని,ఈ వేడుకలకు జాతీయ కార్యదర్శి డాక్టర్ కే. నారాయణ,రాష్ట్ర కార్యదర్శి,మాజీ శాసనసభ్యులు కే. రామకృష్ణ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి,జి.ఈశ్వరయ్య లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం.పెంచలయ్య మరియు జిల్లా నాయకత్వం పాల్గొంటున్నారని, ఆదివారం ఉదయం జరిగే ర్యాలీ మరియు బహిరంగ సభలో ప్రజానాట్యమండలి బృందం వారిచే సాంస్కృతి క ప్రదర్శనలు,వివిధ జానపద కళారూపాలు పాల్గొంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్. బషీర్ ఖాన్,మండల నాయకులు జి.రఘునాథ్, ఎం.అష్రఫ్అలీ,షమీవుల్లా, గంగులప్ప,, శ్రీరాములు, నరసింహులు, సోమశేఖర్, బావాజాన్,కిట్టన్న పాల్గొన్నారు.

..చెల్లింపుదారులు తగ్గారు

(మొదటి పేజీ తరువాయి) తగ్గట్టుగా టాక్స్ చెల్లించడం లేదని పేర్కొన్నారు. ఆదాయ పన్నులు మినహా యింపు లేకున్నా క్లెయిమ్స్ కు ప్రయత్నం చేసి రిఫండ్ తీసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటివారిని ఉపేక్షించేది లేదని, నోటీసులు ఇచ్చి పన్నులు రాబడతామని చెప్పారు. సురేష్ బత్తిని మాట్లాడుతూ అనేకమంది వ్యాపారస్తులు కోట్లల్లో వ్యాపారం చేస్తూ పన్ను ఎగవేస్తున్నారని పేర్కొన్నా రు. వీరంతా రిటర్న్ ఫైల్ చేసి టాక్సు చెల్లించాలని చెప్పారు. సునీత బిల్లా మాట్లాడుతూ వ్యాపారస్తులు సక్రమంగా టాక్స్ చెల్లిస్తే ఎటువంటి నోటీసులు, చట్టపరమైన చర్యలు ఉండవని తెలిపారు. పఠాన్ షరీఫ్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి వ్యాపారస్తుడు టాక్స్ చెల్లించేలా సూచనలు, సలహాలు ఇస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరిని టాక్స్ పరిధిలోకి తెచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇన్కమ్ టాక్స్ ఆడిట్ విషయంలో వ్యాపారస్తులు పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని, ఆడిట్ ని సరళతరం చేయాలని సూచించారు. కోట్లలో డిమాండ్స్ విధిస్తున్నారని, ఇది చాలామందికి పెను భారంగా మారిందని, వ్యాపారా నికి తగ్గట్లు ఆడిట్ టాక్స్ మదింపు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్లు సత్యనారాయణ, పి.వి.రమణ, చార్టెడ్ అకౌంటెంట్లు, ఇన్కమ్ టాక్స్ ఆడిటర్లు, ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

నామమాత్రంగా మండల సమావేశం

తాసిల్దార్, జడ్పిటిసి, 10 మంది సర్పంచులు గైర్హాజరు

విశాలాంధ్ర- అట్లూరు: ప్రతి మూడు నెలలకు ఒక్కసారి మండలంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక అట్లూరు శ్రీ శక్తి భవన్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారు. ప్రతి సమావేశానికి ఎంపీపీ, జడ్పిటిసి, తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు హాజరు కావాల్సి ఉండగా ప్రతి సమావేశానికి ప్రధాన శాఖ అధికారులు గైర్హాజరవుతున్నారు. దీంతో తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. ఈరోజు ఆదివారం అట్లూరు మండల సర్వసభ్య సమావేశం స్థానిక శ్రీ శక్తి భవన్ లోజరిగింది. ఈ సమావేశానికి జడ్పిటిసి సభ్యురాలు తో పాటు తాసిల్దార్ సుబ్బ లక్ష్మమ్మ, మండలంలోని 10 మంది సర్పంచులు హాజరు కాలేదు. వరికుంట, కుంభగిరి గ్రామ సర్పంచులుమాత్రమే హాజరు కాగా మన్నెం వారి పల్లి సర్పంచ్ బదులు కుమారుని పంపగా మిగతా సర్పంచులు గైర్హాజరయ్యారు. అలాగే కొండూరు,కమలకూరు, మాడపూరు ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరయ్యారు. కుంభగిరి ఎంపీటీసీ, ముత్తుకూరు ఎంపీటీసీ, తంబల గుంది ఎంపీటీసీ,కో ఆప్షన్ సభ్యులు మాత్రమే హాజరయ్యారు. దీంతో అరకొరగా వచ్చిన వివిధ శాఖల అధికారులు తమ శాఖ పరంగా ప్రభుత్వం నుంచి అమలవుతున్న పథకాల గురించి వివరించి మిగిలిన వారు ప్రతి సమావేశంలో ఎంపీపీ రమాదేవి ఒక్క మాట కూడా నోరు విప్పి మాట్లాడకుండా వేదికపై కూర్చుని వెనుతిరిగి వెళ్లిపోతున్నారు. ఈ విధంగా జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశానికి మండల పరిషత్ అధికారులు ముగ్గురు నలుగురితో పోలీసులతో బందోబస్తు కూడా నిర్వహిస్తున్నారు. మండల సర్వసభ్య సమావేశం తూతుమంత్రంగా మాత్రం జరుగుతుంటే దీనికి బందోబస్తు ఎందుకని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వచ్చే సమావేశానికైనా అన్ని శాఖ అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకుని ప్రభుత్వం నుంచి అమలవుతున్న పథ కాల లక్ష్యాలను అధిగమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రంలో మైనార్టీ ఆస్తులకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు సవరణలో భాగంగా పార్లమెంటులో ప్రవేశపెట్టె బిల్లును రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకించాల్సిన విషయాన్ని గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ నేత సయ్యద్ గౌస్‌పీర్, ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఇందిరా గాంధీ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన దీక్షల వారు మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు చట్ట సవరణలపై కేంద్ర నిర్ణయాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేత సయ్యద్ గౌస్‌పీర్ 36 గంటలకు నిరాహార దీక్ష చేపట్టారు. వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు చట్టసభల్లో ఆమోదం లభిస్తే ఒక్క మన రాష్ట్రానికి చెందిన వక్ఫ్‌బోర్డు ఆస్తులే కాకుండా యావత్ భారతదేశంలోని మైనార్టీల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ముస్లింల ఆర్థిక మూలాలను దెబ్బతీసేలా ఈ వ్యవహారం కొనసాగుతోందన్నారు. భారతదేశంలో కులమతాలకు వర్గాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ముందు కు సాగుతున్న తరుణంలో ముస్లింలను అణిచివేసే ఉద్దేశ్యంతో ఇలాంటి చర్యలు చేపట్టడం దారుణమన్నారు. రాష్ట్ర పాలకులు ఎన్నికల్లో గెలిచేందుకు ముస్లింలు కూడా ఓ కారణమన్న విషయాన్ని మరిచి పోకుండా వక్ఫ్ బోర్డు సవరణలు బిల్లును పార్లమెంటులో తీవ్రంగా వ్యతిరేకించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు సలావుద్దీన్, సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నగర ప్రముఖులు సయ్యద్ అహ్మద్‌తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కోలాటం.. జానపద కళారూపం...

జాతరలకు సిద్ధమవుతున్న కోలాట బృందాలు- పునర్దర్శనమిస్తున్న జానపద సంస్కృతులు

విశాలాంధ్ర-పులివెందుల: ప్రాచీనకాలం నాటి జానపద సంస్కృతులు మళ్లీ దర్శన మిస్తున్నాయి. తిరుణాళ్ళ,జాతరల వేడుకల నేపథ్యంలో కోలాట బృందాలు సిద్ధమవుతున్నాయి. ప్రజాదరణ పొందుతున్న కోలాటం ఒక జానపద కళారూపం, శివరాత్రి మొదలుకుని ఉగాది వరకు తిరునాళ్ళు, జాతరలు, చల్లముద్ద వేడుకలు నిర్వహిస్తారు. వీటికి జాతీయ స్థాయిలో జరుపుకునే పండుగల కంటే ఘన చరిత్ర ఉంది. ఇటీ వల కాలంలో కోలాటానికి విశేష ఆదరణ లభిస్తోంది. ప్రజాజీవితంలో అన్ని జానపద కళా రూపా లతో పాటు ఈ కోలాట నృత్యం కూడా తెలుగు జానపదుల జీవితాలతో పెనవేసుకుపోయింది. పెద్దల్నీ, పిల్లల్నీ అందర్నీ అలరించిన కళారూపం కోలాటం, కోలాట నృత్యాలు ప్రతి పల్లెలోనూ విరామ సమయాల్లో రాత్రి పూట పొద్దు పోయే వరకూ చేస్తూ వుంటారు. భక్తి భావంతో దేవుని స్తంభాన్ని పట్టుకుని ఇంటింటికి తిరిగి ప్రతి ఇంటి ముందూ కోలాటాన్ని ప్రదర్శిస్తారు. ఈ కోలాట నృత్యాలను పెద్ద పెద్ద తిరుణాళ్ళ సమయంలోనూ, దేవుళ్ళ ఉత్సవాలలోనూ బహిరంగంగా వీధుల్లో నూ ప్రదర్శిస్తారు. కోలాటం ఒక రకమైన సాంప్రదాయక సామూహిక ఆట, కోల, ఆట అనే రెండు పదాల కలయిక వల్ల కోలాటం ఏర్పడింది. కోల అంటే కర్రపుల్ల అని అర్థమనీ, ఆట అంటే క్రీడ, నాట్యం అనే అర్థాలుండడంతో కోలాటం అంటే కర్రతో ఆడే ఆట అనే అర్థంగా భావించవచ్చు. ఇందులో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది రెండు చేతులతోను కర్రముక్కలు పట్టుకొని పదం పాడుతూ గుండ్రంగా తిరుగుతూ లయానుగుణంగా అడుగులు వేస్తూ ఒకరి చేతికర్ర ముక్కలను వేరొకరి చేతికర్ర ముక్కలకు తగిలిస్తూ ఆడతారు, సాధారణంగా వీటిని తిరుణాళ్ళ సమయం లోనూ, ఉత్సవాలలోనూ పిల్లలు, పెద్దలు, స్త్రీలు ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు. విజయనగర సామ్రాజ్యం కాలంలో ఈ ప్రదర్శనలు ప్రసిద్ధంగా జరిగినట్లు అబ్దుల్ రజాక్ అనే చరిత్రకారుడు వర్ణించాడు. విజ యనగర శిథిలాలపై కోలాటం ఆడుతున్న నర్తకీమణుల శిల్పాలను నేటికీ మనం చూడవచ్చు. గ్రామ దేవతలైన ఊరదమ్మ, గంగి మైసమ్మ, గంగాదేవి, కట్టమైసమ్మ, పోతలింగమ్మ, పోలేరమ్మ దనుకొండ గంగమ్మ, మొదలగు గ్రామ దేవతల జాతర సందర్భంగా కోలాటం ఆడుతారు.

జడకోపు ప్రత్యేకత : కోపు అంటే నాట్యం, నాటకం, తీర్పు, నాట్యగతి విభేదం, ఆట, నాట్య గతి విశేషమనే అర్థాలు న్నాయి. కోలాటంలో అనేక మైన గతి భేదాలనే కోపులంటారు. ఈ కోపులకు పాటలోని మొదటి చరణాన్ని బట్టీ, గతికి తగ్గ భావంతోనూ, పురాణ పురుషులైన కృష్ణ, రామ మొదలైనవారి పేర్లతో పేర్లు పెడతారు. ప్రాంతాలను బట్టి కోపుల పేర్లు మారుతూ వుంటాయి. పలనాటి సీమలో ప్రార్థ కోపు.. ఉద్ది తిరుగుడు కోపు.. వరగత్తెర కోపు.. కృష్ణ కోపు, చెలియ కోపు, కంస కోపు, జడకోపు, భారత కోపు, భామ కోపు, లాలి కోపు, లంకె కోపు, కలువరాయ కోపు మొదలైనవి ఉన్నాయి. కోలాట బృందాలుగా ఏర్పడి దేవతలకూ, దేశాళ్ళకూ, రాజకీయ నాయకులకూ జై కొట్టి, వారి వారి కిష్టమైన ప్రార్థనలు చేసి.. ఇట తయ్యకు తకధిమిత, అనడంతో ఆట ప్రారంభమౌతుంది. ఇలాంటి మరెన్నో మన ప్రాచీన సంస్కృతులను ఆదరిద్దాం ఆవరించాలని ఆశిద్దాం.

ఆశా వర్కర్ల తరహాలో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఆశా వర్కర్ల తరహాలోనే అంగన్ వాడీల సమస్యలను కూడా పరిష్కరించాలని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు (ఆశా కార్య కర్తలు)పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని,30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి పదవీ విరమణ తర్వాత 1 లక్షా 50 వేల రూపాయలు గ్రాట్యుటీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమన్నారు. 42,752 మంది ఆశా వర్కర్లు లబ్ధి పొందడం ముదావహమన్నారు. 180 రోజుల పాటు ఇచ్చే ప్రసూతి సెలవుల సమయం లో వేతనం ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. ఆశా వర్కర్లు ప్రశంసనీయమైన సేవలు అందిస్తున్నారన్నారు. .ఆసుపత్రు లలో ప్రసవాలను ప్రోత్సహించడం,పిల్లలకు రోగ నిరోధక టీకాలు వేయించడం,ప్రాథమిక చికిత్స అందించ డం తదితర అనేక ఆరోగ్య సంబంధమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతి ఇల్లూ ఒక ఆరోగ్య సదనం అయ్యేటం దుకు ఆశా వర్కర్లు కృషి చేస్తారని తెలిపారు. వారికి ఎంత చేసినా తక్కువే అని తులసి రెడ్డి అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించిన విధంగానే అంగన్ వాడీల సమస్యలను కూడా పరిష్కరించాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అబద్ధాలకు, మోసాలకు చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చంద్రబాబు అబద్దాలకు, మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ అని మరో మారు నిరూపితం అయ్యిందని వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూపర్ 6తో పాటు 143 హామీలు మేనిఫెస్టోలో చెప్పి ప్రజల్ని మోసం చేశాడన్నారు. సంపద సృష్టిస్తానని..ఆయన సంపద ఎక్కడ, ఏ విధంగా సృష్టించాడో తెలియని పరిస్థితిలో ఉన్నాడన్నారు. టీడీపీ నేతలకు మాత్రమే సంపద సృష్టి జరిగిందన్నారు. కింది స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయి వరకూ సంపద సృష్టి జరిగింది. మొదటి ఏడాది పింఛన్లతో సరి అనిపించా డన్నారు. ఈ ఏడాది ఆ ఫించన్లలో కూడా కోత విధించాడ న్నారు. ఈ బడ్జెట్‌లో పింఛన్లకే 4 వేల కోట్ల నిధులు తక్కువ చూపించాడు..అంటే కోతకు సిద్ధమయ్యాడని అర్థమవు తుందన్నారు. ఆడబిడ్డ నిధి అని గొప్పలు చెప్పాడు. నిరుద్యోగ భృతి ఊసేలేదు..ఉచిత బస్సు ప్రయాణం లేదు. తల్లికి వందనానికి 80 లక్షల మందికి పిల్లలకు 12వేల కోట్లు కావాల్సి ఉంటే...9వేల కోట్లు బడ్జెట్ పెట్టాడు. ఆ 9వేల కోట్లయినా సరైన విధంగా ఇస్తాడా అనే అనుమానం ఉందన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన 30వేల కోట్ల బకాయి ల ఊసేలేదన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు దారుణంగా మోసపోయారన్నారు. ప్రజలు చంద్ర బాబు మారిపోయాడేమో అనుకుని ఓట్లేసి మరోసారి దారు ణంగా మోసపోయారన్నారు. పోసాని కృష్ణమురళి ఎప్పుడో 2021లో మాట్లాడితే ఇప్పుడు తప్పుడు కేసు పెట్టి వేధిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, నాగేంద్రా రెడ్డి, షఫీ,శ్రీరంజన్ రెడ్డి, దత్త సాయి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి పోరాట ఫలితమే

ఆశాలకు గ్రాట్యూటీ చెల్లింపు

180 రోజులు ప్రసూతి సెలవులు- పదవీ విరమణ వయసు 62 సంవత్సరములకు పెంపు

ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ హర్షం.. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు గ్రాట్యూటీ 1.50 లక్షల వరకు లబ్ధి చేకూర్చడాన్ని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.సుభాషి ణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షు లు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్, జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ హర్షించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇచ్చే వేతనాలు సరిపడలేదని టిడిపి కూటమి ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణం ఆశాలకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను మర్చిపోవడం సరైనది కాదని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు రేషన్ కార్డులు, ఇల్లు, ఇంటి స్థలాలు, ఆశా రికార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలకు ఉచితంగా 10 లక్షల రూపాయల గ్రూప్ ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీలను భర్తీ చేసి పని భారం, యాప్‌లు తగ్గించాలని, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఏ.ఎన్.ఎం నియామకాల నోటిఫికేషన్ జారీ చేసి ఏ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం పూర్తిచేసిన ఆశా కార్యకర్తలకు ఏ.ఎన్.ఎంగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరిం చాలని ఏఐటీయూసీ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ అనేక పోరాటాలు నిర్వహిం చిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రా ట్యూటీ, మెటర్నిటీ సెలవులు, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సర ములకు పెంచడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి సి.అమ్ములు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌ను ప్రశంసించిన అధికారులు

విశాలాంధ్ర-కడప క్రైం : మాచర్ల కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయిన మురళి అనే యువకుడు తన సొంత పనిమీద కడపకు వచ్చి అప్సర సర్కిల్ వద్ద ఆటో దిగి ఆటోలో తన లాప్టాప్ ను ఇతర విలువైన వస్తువులు ఉన్న బ్యాగ్ ను వదిలి దిగి వెళ్లిపోయి తర్వాత ఆ విషయాన్ని గుర్తించి ..చిన్న చౌక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడంతో పై అధికారుల ఉత్తర్వులు మేరకు వెంటనే స్పందించి, శ్రమించి బాధితుడు ప్రయాణించిన ఆటో వచ్చిన మార్గంలోని వివిధ చోట్ల సీసీ కెమెరా ఫుటేజ్ లను సేకరించిన కానిస్టేబుళ్లు శ్రీనివాస్, ఖాదర్‌లు సదరు ఆటోను గుర్తించి బాధితుడు కోల్పోయిన బ్యాగు, లాప్టాప్, వాచ్ ఇతర విలువైన వస్తువులను బాధితులకి అందించారు. పోలీసులు స్పందించిన తీరుపై బాధితుడు చాలా సంతోషంతో కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అధికారుల ఉత్తరువు మేరకు వేగంగా స్పందించి శ్రమించిన కానిస్టేబుళ్లు శ్రీనివాస్, ఖాదర్లను చిన్న చౌకు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఓబులేసు, ఎస్ఐలు రాజరాజేశ్వర రెడ్డి, రవి కుమారులు ప్రశంసించారు.

ఉత్కంఠ భరితంగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-నందలూరు: మండలం లోని చింతకాయలపల్లె గ్రామంలో వెలి సిన శ్రీ బోళా మల్లేశ్వర స్వామి దేవ స్థానం నందు మహాశివ రాత్రి సంద ర్భంగా టంగుటూరు మాజీ సర్పంచ్ చింతకాయల గంగినాయుడు ఆధ్వర్యం లో ఆదివారం మధ్యాహ్నం నిర్వహిం చిన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథరెడ్డి, ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి లు పోటీలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జరిగిన పోటీలలో పోతిరెడ్డి పల్లెకు చెందిన త్యాగం రెడ్డి లింగారెడ్డి వృషబా లు మొదటి స్థానంలో నిలిచి 30 వేల నగదు బహుమతిని రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.ద్వితీయ స్థానంలో పోతిరెడ్డిపల్లెకు చెందిన చాగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి వృషబాలు నిలిచి 20 వేలు అందుకున్నారు. మూడో స్థానంలో తాళ్లపాక గ్రామానికి చెందిన రేనాటి సాంబశివరాజు వృషబాలు నిలిచి 10 వేలు అందుకున్నారు. నాలుగో స్థానంలో పాత సంగటి పల్లి చెందిన విశ్వనాథ్ రెడ్డి వృషభలు 5 వేలు అందుకున్నారు. ఐదో స్థానంలో గుడిపాడు తుమ్మల నారాయణరెడ్డి వృషబాలు నిలిచి 3 వేలు అందుకున్నారు. రాత్రి ఏర్పటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

శ్రీ అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్టకు సర్వం సిద్ధం !

రంగవల్లులతో ఆలయ ప్రాంగణం ముస్తాబు- వేసవిని దృష్ట్యా చలువపందిళ్లు ఏర్పాటు

6వ తేదీన బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నడి ఊరిలో నూతనంగా పునః నిర్మిం చిన శ్రీ మహా అంకమ్మ తల్లి (పార్వతీ మాత) విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. నేటి సోమవారం విశేష పూజలు ప్రారంభం కానున్నా యి. ఈ నేపథ్యంలో అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని మహిళలు రంగ వల్లులతో ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని శోభాయమానం గా తీర్చిదిద్దారు. ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పెద్ద ఎత్తున చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. సోమవారం ఉత్సవాలకు అంకురార్పణ జరగనున్న నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా నలువైపుల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నారు.

6న బండలాగుడు పోటీలు: అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఉత్సవా లను పురస్కరించుకొని 6వ తేదీ గురు వారం ఒంగోలు జాతి సేద్యపు ఎద్దుల బండలాగుడు పోటీలు జరగ నున్నాయి. మొదటి బహుమతిగా రూ.40వేలు, 2వ బహుమతి కింద రూ.30 వేలు, 3వ బహుమతిగా రూ.25వేలు, 4వ బహుమతి కింద రూ.20 వేలు, 5వ బహుమతి రూ.15 వేలు 6వ బహుమతి రూ.10వేలు, 7వ బహుమతి రూ.8 వేలు, 9వ బహుమతి రూ.5వేలు, 9వ బహుమతి రూ.3వేలు, 10వ బహుమతి రూ.2వేలు, 11వ బహుమతి కింద రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతులను దాతల సహకారంతో అందజేయనున్నారు. పోటీలు కడప రోడ్డులోని మార్కెట్ యార్డు మైదానంలో నిర్వహించనున్నారు.